క్లుప్తంగా

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



ప్రీతమ్‌ను సన్మానిస్తున్న శివకుమార్

నల్లగొండ టౌన్: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.ప్రీతమ్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాలోని బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తరుణ్, నరేష్, అల్లంపల్లి కొండన్న పాల్గొన్నారు.

పదోన్నతులు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

నల్లగొండ టౌన్ : అర్హత కలిగిన అంగన్‌వాడీ హెల్పర్లను టీచర్లుగా పదోన్నతి కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి కోరారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సక్కుబాయికి వినతి పత్రం అందజేశారు. అనేక మందికి అర్హత ఉన్నప్పటికీ హెల్పర్లగానే పని చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి.సరిత, అనిత, ఇందిర, లక్ష్మి, నళిని, పద్మ పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా రవిగౌడ్



నియామక పత్రం అందుకుంటున్న రవిగౌడ్

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నల్లగొండ మండలం ఖాజీరామారం గ్రామానికి చెందిన పాలకూరి రవిగౌడ్ నియమితులయ్యారు. ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ మంగళవారం హైదరాబాద్‌లో నియామక ఉత్తర్వులు రవికి అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ఓబీసీలను సంఘటితం చేసి బీజేపీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న బచ్చుపల్లి గంగధర్‌రావు

నకిరేకల్ : నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన పోగుల నర్సింహగౌడ్ ఇటీవల మృతిచెందాడు. వారి కుటుంబానికి బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగధర్‌రావు మంగళవారం రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, నాయకులు పెరుమాల్ల నాగయ్య, పూల శ్రీకాంత్, బొల్లెద్దు అంజయ్య, లక్ష్మయ్య, కందికటిం రమేష్ కొప్పుల వెంకన్న, నగేష్ నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ ప్రచార కార్యదర్శిగా యాదయ్య



నియామక పత్రం అందజేస్తున్న వర్షిత్ రెడ్డి

మునుగోడు: మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన బండారి యాదయ్యను బీజేపీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని యాదయ్య తెలిపారు.

ఆలయ పరిసరాలు పరిశుభ్రం



పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్

నకిరేకల్ : నకిరేకల్ పట్టణం సంతోషనగర్‌లోని శ్రీ కాళికామాతా దేవాయలంలో ఈ నెల 21న ఆషాఢ బోనాల పండుగ నేపథ్యంలో స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. డోజర్‌తో పరిసరాల్లోని మొక్కలను తొలగించి పరిశుభ్రం చేయించారు.

ఆందోళనలో 'మూసీ' రైతులు

- రాచకాల్వల్లో తొలగించని గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు
- వ్యవసాయ భూములకు అందని నీరు
- నెర్రెలు బారుతున్న పొలాలు




నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు వద్ద మూసీ కాల్వలో పెరిగిన మొక్కలు, నెర్రెలు బారిన వరి పొలం

నార్కట్‌పల్లి : మూసీ కాల్వల ద్వారా సక్రమంగా నీళ్లు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నార్కట్‌పల్లి మండలంలో మూసీ కాల్వపై ఆధారపడి వరి పంట పండించే రైతులు ఎక్కువగా ఉన్నారు. మండలంలో అమ్మనబోలు, అక్కెనపల్లి, శాపల్లి, తొండల్‌వాయి తదితర గ్రామాల్లో మూసీ కాల్వ పారుతుంది. కాల్వ ద్వారా వచ్చే నీటితోనే వరి పంటలు పండించే రైతులు అధికంగా ఉన్నారు. మరికొందరు బోరు నీటిపై ఆధారపడి పంటలు పండిస్తారు. అమ్మనబోలు గ్రామంలో మూసీ కాల్వ ద్వారా వచ్చే నీటితో దాదాపు 3వేల ఎకరాలు సాగు చేస్తారు. సుమారు 700 మంది వరకు రైతులు కాల్వ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు.

పల్లివాడ నుంచి నీరు వస్తేనే..

మూసీ కాల్వ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామ సమీపంలోని రాచ కాల్వ నుంచి అమ్మనబోలు, అక్కెనపల్లి గ్రామాలకు వేర్వేరు కాల్వల ద్వారా పారుతుంది. పల్లివాడ నుంచి వచ్చే రాచకాల్వ ద్వారా అమ్మనబోలులోని చెరువు, దామర చెరువు, జలకుంట నుంచి శాలిగౌరారం చేరతాయి. పల్లివాడలో కాల్వపై పనిచేసే సిబ్బంది అమ్మనబోలు కాల్వకు తూములు ద్వారా నీటిని విడుదల చేయకపోవడంతో అమ్మనబోలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పల్లివాడ నుంచి సాగునీరు వస్తేనే అమ్మనబోలు రైతులు పంటలు సాగు చేస్తారు. నీరు విడుదల కాకపోవడంతో నాటు వేసిన పొలాలు నెర్రెలు పట్టాయి. కాల్వపై పనిచేసే సిబ్బందికి డబ్బులు ఇస్తేనే నీటిని విడుదల చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

తొలగించని గుర్రపు డెక్క.

వర్షాకాలం రాకముందే కాల్వలో ఉన్న గుర్రపు డెక్క, ఇతర గడ్డిని తొలగించే బాధ్యత నీటి పారుదల శాఖ అధికారులపై ఉంటుంది. అయితే గుర్రపు డెక్క తొలగించకముందే తొలగించినట్లు సంబంధిత కాంట్రాక్టర్ తూతూమంత్రంగా పని చేసి బిల్లులు పెట్టుకుంటున్నట్లు సమాచారం. కాల్వలో అధికంగా గుర్రపు డెక్క, ఇతర గడ్డి ఉండడంతో నీరు ముందుకు సాగడం లేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే రాచకాల్వలు శుభ్రం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాసులిస్తేనే నీరు విడుదల చేస్తున్నారు



"రామన్నపేట మండలం పల్లివాడలో రాచకాల్వపై గతంలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ కావడంతో ఆ గ్రామానికి చెందిన ప్రైవేటు వ్యక్తిని నియమించారు. అతడు కాసులిస్తేనే తూము నుంచి అమ్మనబోలుకు నీటిని విడుదల చేస్తున్నాడు. నాకున్న 25 ఎకరాలు భూమిలో కాల్వ ద్వారా వచ్చే నీటితోనే పంట సాగు చేస్తా. అధికారులు పరిశీలించి నీరు సక్రమంగా విడుదలయ్యేలా చూడాలి.

–పజ్జూరి ఇంద్రారెడ్డి, రైతు అమ్మనబోలు

నీరందక పొలం ఎండింది



"రాచకాల్వ ద్వారా వచ్చే నీటితోనే నాకున్న పొలం సాగు చేస్తా. నీటిని సక్రమంగా విడుదల చేయకపోవడంతో నాటు వేసిన పొలం పూర్తిగా నెర్రెలు పట్టింది. దీంతో పొలం ఎండిపోయింది. గతంలో నీటిని సక్రమంగా విడుదల చేసేవారు. కాల్వ ద్వారా వచ్చే నీటితో గ్రామంలో దాదాపు 300 ఎకరాలు సాగు చేస్తారు. అధికారులు స్పందించి పొలాలు ఎండిపోకుండా సక్రమంగా నీటిని విడుదల చేయాలి.

–కన్నెబోయిన సతీష్, రైతు అమ్మనబోలు

అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి నిలుస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 72మంది లబ్ధిదారులకు రూ.22.84 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, కొండ వెంకన్న, గుత్త మాదవరెడ్డి, గాల వెంకన్న, మురారి శెట్టి కృష్ణమూర్తి, బెజవాడ సైదులు, పెద్ది సుక్కయ్య, ఊశయ్య, కంపాసాటి శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, చెవుగోని శ్రీను, ఉగ్గిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో మొహర్రం సందడి

శాలిగౌరారం: త్యాగానికి నిదర్శనంగా నిలిచే మొహర్రం పండుగ సందర్భంగా గ్రామాల్లో పీర్లను ఊరేగిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం మండలంలోని ఆకారం గ్రామంలో పీర్ల ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పీర్లకు పూజలు నిర్వహించి కానుకలు సమర్పించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో స్థానిక ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

చండూరు(గట్టుపల్) : చండూరు, గట్టుపల్ మండలాల పరిధిలో మొహరం పండుగను కులాలకతీతంగా జరుపుకున్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. భక్తులు కానుకలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు.

రాంరెడ్డిపల్లిలో అన్నదానం

మర్రిగూడ: మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో మొహర్రం సందర్భంగా మంగళవారం గ్రామానికి చెందిన వెన్నమనేని దామోదర్‌రావు సుజాత దంపతులు గ్రామంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బండి హన్మంతు, లపంగి రత్నం, పగిళ్ల గిరి, వడ్డె సైదులు, నరేష్, కృష్ణ, యాదయ్య, రవి పాల్గొన్నారు.



శాలిగౌరారం మండలం ఆకారంలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



గట్టుపల్‌లో..

ముఖ్యమంత్రికి పీఎంపీ, ఆర్‌ఎంపీల కృతజ్ఞతలు



సమావేశంలో పాల్గొన్న సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు

నల్లగొండ టౌన్ : పీఎంపీ, ఆర్‌ఎంపీల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంపై సుశ్రుత గ్రామీణ వైద్యులు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పారుగోటి హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తాము సీఎంను కలిసి తమ ఇబ్బందులను పరిష్కరించాలని కోరామని, వెంటనే ఆయన స్పందించడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి జి.నర్సింహారెడ్డి, కోశాధికారి సీహెచ్.బ్రహ్మాచారి, డీఎస్‌ఎన్‌చారి, నసీరుద్దిన్, పి.వెంకటేశ్వర్లు గౌడ్, రాజశేఖర్‌రావు, యాదగిరి, ఆమనగంటి కృష్ణారెడ్డి, కె.లింగరాజుగౌడ్, బి.గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి



నార్కట్‌పల్లి : ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీలు

చిట్యాల: ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సిబ్బంది కోరారు. అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిట్యాల ఎలికట్టె, వనిపాకల ఉరుమడ్ల గామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, జానకి,అంజమ్మ, లలిత, ధనమ్మ పాల్గొన్నారు.

అమ్మ మాట– అంగన్‌వాడీ బాట ర్యాలీ

నార్కట్‌పల్లి : ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధిస్తూ పౌష్టికాహారం అందజేస్తున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అంజమ్మ తెలిపారు. అమ్మమాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అమ్మనబోలు, శాపల్లి, అక్కెనపల్లి , నక్కలపల్లి, చిన్నతుమ్మలగూడెం గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు బద్దం రాంరెడ్డి, సైదులు, అంగన్‌వాడీ టీచర్‌లు రేణుక, విజయలక్ష్మి, సునంద, విజయలక్ష్మి, కరుణ, లలిత, ప్రభావతి, పద్మ ఉన్నారు.

మునుగోడు: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని మునుగోడు అంగన్‌వాడీ టీచర్ సీ.హెచ్ లక్ష్మి కోరారు. మంగళవారం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మునుగోడులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ పర్వతగిరి సెక్టార్ సూపర్ వైజర్ శ్రీలత అన్నారు. మంగళవారం దర్వేశిపురం, చర్లగౌరారం, పర్వతగిరి గ్రామాల్లో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లు అలుగుబెల్లి అరుణ, జ్ఞానేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.

మర్రిగూడ : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, మిర్యాల పద్మ కోరారు. మంగళవారం మండలంలోని మర్రిగూడ, శివన్నగూడ, యరగండ్లపల్లి గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ జుటూరు తారకరామన్, పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, లక్ష్మి, శ్రవణ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాటా అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగమణి,సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరులో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాట–అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు లలిత, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, లలిత పాల్గొన్నారు.

యూటీఎఫ్‌తోనే సమస్యలు పరిష్కారం



మునుగోడు : ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

మునుగోడు: ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు యూటీఎఫ్‌తోనే పరిష్కారం అవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అన్నారు. మంగళవారం మండలంలోని మునుగోడు, కొంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఆ సంఘం నాయకులు సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చొరవతో అనేక మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గేర నర్సింహ్మా, మండల అధ్యక్షకార్యదర్శులు పెరిక నర్సింహ, సోమగాని సతీష్, బిక్కుమల్ల రాములు, ఉయ్యాల యాదయ్య, సంజీవయ్య, సుధాకర్ రెడ్డి, అంజయ్య, బాబురావు, స్వామి పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నార్కట్‌పల్లి: టీఎస్ యూటీఎఫ్ ప్రవేశ పెట్టినటువంటి ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్కీమ్‌లో ఇప్పటివరకు రాష్ట్రంలో పదివేల మంది ఉపాధ్యాయులు చేరినట్లు సంఘం జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదులో పాల్గొన్ని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భానుప్రకాష్, కసపరాజు వెంకన్న, నర్ర రవీందర్‌రెడ్డి, పురుషోత్తం, ప్రతాపరెడ్డి, నరేష్, నరసింహ, రమేష్, విజయ్‌పాల్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న బచ్చు రామకృష్ణ

మర్రిగూడ : ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక హామీలను ఎన్నికల్లో గుప్పించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేశారన్నారు. రుణమాఫీకి ప్రభుత్వం లేనిపోని షరతులను పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బండ్ల రమేష్, రాపోలు యాదగిరి, ఎండి.గౌస్, కొన్రెడ్డి యాదయ్య, ప్రకాశ్, నరేష్, తరుణ్ పాల్గొన్నారు.

21న యోగా విద్యాలయ ఆరోగ్య సదస్సు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

నల్లగొండ టూటౌన్ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సిద్ధార్థ యోగా విద్యాలయ ఆరోగ్య సదస్సు ఈ నెల 21న నల్లగొండలోని చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు గాంధీ గ్లోబల్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని మైత్రి అకాడమీ కోచింగ్ సెంటర్‌లో ఆరోగ్య సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, చిన్న వ్యాధులకు కూడా కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. వంటిల్లే వైద్యాలయం అని చాలా మందికి తెలియదన్నారు. రామచంద్రం ప్రకృతి ఆశ్రమం ద్వారా లక్షల మంది లైఫ్‌సైన్స్ వాడి ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలు ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, పాముల అశోక్‌ముదిరాజ్, లోకబోయిన రమణ, బొమ్మపాల గిరిబాబు, నరసింహ, అజీజ్ షరీఫ్, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి



మూసీ కుడికాల్వను పరిశీలిస్తున్న నాయకులు

కేతేపల్లి: మూసీ కుడి కాల్వ ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు అధికారులను కోరారు. కేతేపల్లి మండలంలోని బొప్పారం వద్దగల మూసీ ప్రాజెక్టు సీపీఎం నాయకులతో కలసి మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వెంకులు మాట్లాడుతూ మూసీ కుడి కాల్వ ఆధునీకరణ పనులు ప్రారంభమై ఆరేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల ప్రారంభమయ్యే దగ్గర కాల్వ ధ్వంసమైనప్పటికీ మరమ్మతులు చేయించటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టు వద్ద ఉన్న గురుకుల పాఠశాల వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు సుంకరి సత్తయ్య, నీలం సైదులు, రమేష్, భాగ్యమ్మ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి టీచర్లు

చిట్యాల: మండలంలో ఆరెగూడెం గ్రామ యూపీఎస్ నుంచి బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులకు మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పి.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయులు ఉదయ, ఉపాధ్యాయులు హేమలత, జేబున్నిసాబేగం, శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. వీరు గ్రామంలో విద్యాభివృద్ధికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు సత్యపాల్, అరుణ, రజిత, మహేశ్వరిలకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ అర్రూరి లాలమ్మస్వామి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ కోరగోని ఎల్లమ్మ, ఉపాధ్యాయులు విజయసారథి పాల్గొన్నారు.

దోమలను నివారించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పటట్ణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం మున్సిపల్ శానిటరీ విభాగం ఉద్యోగులు, మలేరియా అర్బన్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మలేరియా సిబ్బంది సంబంధంతో పనిచేసే నీరు నిల్వ ఉన్నచోట లార్వా పిచికారీ చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నకిరేకల్ : షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి యారా శ్రీను కోరారు. నకిరేకల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమన్నారు.

షరతులు లేకుండా..

మర్రిగూడ: షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీకి రేషన్‌కార్డు తప్పనిసరి అనే షరతు పెట్టడం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

మునుగోడు: ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్జ రామచంద్రం గౌడ్ కోరారు. మంగళవారం ఆయన మునుగోడులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలన్నారు.

శాలిగౌరారం: ప్రతీ రైతుకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయాలని ఆమ్‌ఆద్మీపార్టీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంపల్ల పురుషోత్తం కోరారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏలాంటి ఆంక్షలు, నిబంధనలు లేకుండా రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు.

మందడి శేఖర్‌రెడ్డికి నివాళి



శేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గుత్తా

చిట్యాల: పట్టణానికి చెందిన మందడి శేఖర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని శేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, శీలా రాజయ్య, వేలుపల్లి శంకరయ్య, ప్రొద్దుటూరి రఘుశంకర్, వెంకటేశ్వర్లు, కర్నాటి ఉప్పల వెంకట్‌రెడ్డి, అశోక్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

డ్రోన్ల ఉపయోగం పెరగాలి

మర్రిగూడ: సుస్థిర వ్యవసాయం డ్రోన్లతోనే సాధ్యమవుతుందని డ్రోన్ డోనర్లు జూలియన్ పోలిశెట్టి అన్నారు. మంగళవారం మండలంలోని దామెర బీమనపల్లిలో మదర్‌థెరిస్సా గ్రామీణాభివృద్ధి సంస్థ సహాయ సహకారంతో సుస్థిర వ్యవసాయం, యాంత్రీకరణ డ్రోన్ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మునుగోడు ఏడీఏ ఎల్లయ్య, ఏవో హేమలత, ఏఈవోలు పాల్గొన్నారు.

ఆడపడుచుల అపూర్వ కలయిక..

నల్లగొండ పట్టణం పాతబస్తీలోని నెహ్రూగంజ్ ఆడపడుచులు మూడు దశాబ్దాల తర్వాత అపూర్వ కలయిక కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఓ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన అప్పటి మహిళలు ఒక చోటికి చేరి నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఆట పాటలతో అలరించారు. ఆషాఢమాసం గోరింటాకు పండుగ నిర్వహించుకున్నారు. అప్పటి వృద్ధ దంపతులను సన్మానించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ



నల్లగొండ : అపూర్వ కలయికలో పాల్గొన్న మహిళలు



వృద్ధ దంపతులను సన్మానిస్తున్న మహిళలు



సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు